




# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 29 జనవరి 2025 | పేజీలు 8


అంతరిక్షంలో మరో మైలురాయిని చేరుకోనున్న

## భారత్

- న్యావిగేషన్ శాటిలైట్‌ను గగనతలంలో ప్రవేశ పెట్టనున్న ఇస్రో
- శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ నారాయణన్
- శ్రీవారి పాదాల చెంత జిఎస్ఎల్వీ ఎఫ్15 నమూనా రాకెట్



**తిరుమల, మేజర్‌న్యూస్ :** అంతరిక్షంలో భారత్ మరో మైలురాయిని చేరుకోవడానికి జిఎస్ఎల్వీ ఎఫ్15ను సర్వం సిద్ధం చేశామని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఇస్రో చైర్మన్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో శాస్త్రవేత్తలతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ జిఎస్ఎల్వీ ఎఫ్15 నమూనా రాకెట్‌ను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఇస్రో చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం ఉదయం 6:23 నిమిషాలకు శ్రీహరికోటలోని షార్ నుంచి వందో ప్రయోగమైన జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్‌ను రోదసిలోకి పంపనున్నామని చెప్పారు. దేశీయంగా రూపొందించిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనున్నట్లు తెలుపారు. 2025లో ఇదే మొదటి శాటిలైట్ ప్రయోగమని తెలిపారు. శ్రీహరి కోట నుంచి ఈ ప్రయోగంతో 100 లాంచ్‌లు పూర్తి చేసుకోనుందని తెలిపిన ఆయన.. ఇది చాలా శుభసందర్భమన్నారు. ఇప్పటికీ 6 జనరేషన్ల రాకెట్లను విజయవంతంగా వినియోగించామని తెలిపారు. ఈ శాటిలైట్ సామాన్యులకు ఎంతగానో సహాయ పడుతుందని చెప్పారు. స్వదేశీ పరిజ్ఞానంతో అత్యాధునిక సాంకేతికతను జోడించి ఈ శాటిలైట్ తయారు చేశామని వెల్లడించారు. 433 విదేశీ శాటిలైట్స్‌ను గగనతలంలోని కక్ష్యలో ప్రవేశపెట్టామన్నారు. శ్రీహరి కోటాలో ప్రయోగించిన మొదటి వెహికల్ పిఎస్ఎల్వీ-3..17 టన్నుల బరువు కలిగి 40 కేజీల బరువున్న శాటిలైట్ ను గగనతలంలో ప్రవేశ పెట్టిందని తెలిపిన ఆయన%ా%. నెక్ట్స్ జనరేషన్ లాంచింగ్ వెహికల్ కు మోదీ ఆమోదం తెలిపారని చెప్పారు. లోయార్త్ ఆర్బిట్ లో 30 వేల కేజీల సామర్థ్యం కలిగి 1000 టన్నుల బరువును కలిగిన లాంచింగ్ వెహికల్ ను తయారు చేస్తున్నట్లు తెలిపారు. 4000 వేల కోట్లతో మూడవ లాంచ్ ప్యాడ్ ను నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్ లో మిషన్లకు ఈ అత్యాధునిక లాంచ్ ప్యాడ్ ను వినియోగిస్తామని తెలియజేశారు. నాలుగు నెలల్లో ఈ లాంచ్ ప్యాడ్ పూర్తి చేస్తామన్నారు. వ్యోమగామిలను పంపేలా ప్రయోగాలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారన్నారు.

పాకాల మండలాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో

## అభివృద్ధి చేద్దాం..

ఏనుగుల దాడిలో ధ్వంసమైన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించండి : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**పాకాల, మేజర్‌న్యూస్ :** పాకాల మండలంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖ అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విచ్చేశారు. ముందుగా ఒక్కొక్క డిపార్ట్మెంట్ అధికారితో మాట్లాడి సమస్యలను, అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకాల మండలాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం రోడ్డు వెడల్పు పనుల్లో స్థలం ఇచ్చిన రైతుకు ధన్యవాదాలు తెలియజేశారు. 12కోట్ల రూపాయలతో దామల్ చరువు కొమిరెడ్డిగారిపల్లి రోడ్డు వెడల్పుతో అభివృద్ధి పనులకు స్వీకరణ

-మిగతా 2లో

## ఖో-ఖో ఆయన ఆశయం

- వరల్డ్ అంపైర్ మొదటి వ్యాయామ విధులు ముదరందొడ్డి జడ్పి పాఠశాలలోనే
- 17 ఏళ్లకే 12 రాష్ట్రాలలో ఖో-ఖో ఆడిన ఘనత
- వ్యాయామ ఉపద్యాయునిగా మొదటి పోస్టింగ్ లొనే 40 మంది రాష్ట్ర స్థాయి, 10 మంది జాతీయ స్థాయి, 1 యూనివర్సిటీ స్థాయి క్రీడాకారులను తయారు చేసిన పట్టుదల



**వి.కోట, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా వి.కోట జనవరి 13 నుంచి 19 వరకు ఢిల్లీ వేదికగా జరిగిన ఖో-ఖో ప్రపంచ స్థాయి పోటీలలో అంపైర్‌గా విధులు నిర్వహించిన పిఈటి మాస్టర్ సురేష్ స్వస్థలం మన చిత్తూరు జిల్లానే.జిల్లా పరిధిలోని యదామర్రి మండలం, బొమ్మనచేను గ్రామానికి చెందిన ఓ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన 17 ఏళ్ల వయస్సు వచ్చే సరికే భారత దేశంలోని 12 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున నుంచి ఖో-ఖో ఆడారు. ఇంటర్ అభ్యాసం అనంతరం డిప్లొమ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చేసిన ఆయన 19 ఏళ్లకే డిఎస్సిలో ఉత్తీర్ణత సాధించి వ్యాయామ ఉపాధ్యాయులుగా వి.కోట మండలం, ముదరందొడ్డి జడ్పి ఉన్నత పాఠశాలకు ఆయన మొట్ట మొదటిగా ఎంపికయ్యారు. మొదటి పోస్టింగ్ సాధించిన ముదరందొడ్డి పాఠశాలలో 8 ఏళ్ళు పనిచేసిన ఆయన 40 మంది రాష్ట్ర స్థాయి, 10 మంది జాతీయ స్థాయి, 1 ఆల్ ఇండియా అంతర యూనివర్శిటి స్థాయి ఖో ఖో క్రీడాకారులను తయారు చేశారు. అనంతరం సొంత మండలంలోని కొట్టాలం పాఠశాలకు బదిలీ అయ్యారు. అక్కడ కూడా ఇదే ప్రతిభనే

-మిగతా 2లో

తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను

## నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరం నందు తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, స్మార్ట్ సిటీ పై ఎన్ ఇ సి కంపెనీ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలోపు వేగంగా

-మిగతా 2లో

మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పథకాల అమలు

## తీరును పరిశీలించండి

- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని, క్షేత్ర స్థాయిలో పలు పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరుతున్నది లేనిది పరిశీలించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాదరితో కలసి ప్రభుత్వ పథకాల అమలు తీరు, పర్యవేక్షణకు తీసుకోవలసిన చర్యలపై మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, వీటి అమలు తీరు, శాఖల పని తీరును పర్యవేక్షించడం ద్వారా లోపాలను

-మిగతా 2లో

## పాకాల మండలాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి చేద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లు తెలియజేశారు. పుదీపట్ల బైలు, పెరాసానిపల్లి పరిసర ప్రాంతాలలో ఏనుగుల దాడిలో ధ్వంసం అయిన పంటలకు నష్టపరిహారం వెంటనే రైతులకు చెల్లించాలని అధికారులకు సూచించారు. కొంతమంది రైతులు తమ పొలంలో ఉన్న టేకు వేపచెట్టు తమ అవసరాలు నిమిత్తం తీసుకెళ్తే ఫారెస్ట్ అధికారులు ఆక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే ఎమ్మెల్యే స్పందించి రైతులు కు అనుమతి పత్రాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రమణయ్య గారి పల్లి స్కూల్ అభివృద్ధికి తనవంతుగా 50వేల రూపాయలు సహాయం చేస్తున్న ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులకు వెంటనే నోటీసులు ఇవ్వాలని మండల అభివృద్ధి అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, ఎంపీడీవో శశిరేఖ, ఇన్చార్జి ఎమ్మార్వో సతీష్ సాయి, ఇది శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖో-ఖో ఆయన ఆశయం

(మొదటి పేజీ తరువాయి)

కనబరిచారు. ఒకానొక సమయంలో భారత గ్రామీణ క్రీడగా మొదలైన ఖో ఖో ఇప్పుడు అంతర్జాతీయ క్రీడగా అవతరించింది. భారత్ తో పాటు నేపాల్, యు.ఎస్.ఏ, ఇంగ్లాండ్, కొరియా, ఆఫ్రికా సహా మొత్తం 23 దేశాలు ఢిల్లీ వేదికగా ప్రతిభను కనబరిచాయి.వారం రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ పోటీలలో బాలురు, బాలికలూ రెండు విభాగాలలోనూ భారత్ ప్రథమ స్థానాన్ని, నేపాల్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.సాక్షాత్తు భారత ఉప రాష్ట్రపతి జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఈ ఇంటర్ నేషనల్ స్క్రీన్ మీద చిత్తూరు జిల్లా నుంచి ప్రపంచ ఖో ఖో రెఫరీగా చిత్తూరు జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్ కనిపించడం జిల్లాతో పాటు రాష్ట్రానికి ఎంతో గర్వకారణం.ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు మంగళవారం సురేష్ ను సత్కరించారు.

**ఎస్.సురేష్ ఖో ఖో ప్రపంచ స్థాయి రెఫరీ:** ప్రపంచ స్థాయి ఖో ఖో రెఫరీగా నేను విధులు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. అంతర్జాతీయ ఖో ఖో మైదానంలో నేను కనిపించడం నా ఘనత మాత్రమే కాదు.నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన చిత్తూరు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బాలాజీ, అప్పట్లో మాకు ఈ క్రీడను నేర్పించిన వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, జిల్లా ఖో ఖో సంఘ కార్యదర్శి శరత్ పాత్ర కూడా ఎంతో కీలకం. భవిష్యత్తులో జిల్లా తరపున నుంచి క్రీడాకారులను ప్రపంచ స్థాయి ఖో ఖోకు తీసుకెళ్లడానికి కృషి చేస్తాను.

## తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని అన్నారు. పూర్తి అయిన పనులకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పెండింగ్లో వివిధ దశలలో ఉన్న ప్రాజెక్టుల పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణ పనుల కూడా నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి,ఎన్ ఇ సి ప్రతినిధులు ప్రదీప్, జమాల్, అంబర్, ఫణి కుమార్, కన్సల్టెన్ సతీష్, ఏఇకామ్ ప్రతినిధులు బాలాజీ, చంద్రా రెడ్డి, హేమ, ఎస్ ఈ శ్యాంసుందర్, ఈ ఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ భవనానికి నిప్పు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:** రూరల్ మండలం ఓటేరు గ్రామపంచాయతీ సచివాలయం భవనానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి తగలబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి రూరల్ సర్పంచుల సంఘం తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కార్యదర్శులు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తిరుపతి డి ఎల్ పి ఓ సురేష్ నాయుడు పరిశీలించారు. తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ వార్త తెలిసిన వెంటనే తిరుపతి రూరల్ మండలం సర్పంచులు ఓటేరు గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు పవిత్రమైన ప్రజా దేవాలయాలన్నారు. అలాంటి ప్రజా కార్యాలయమును నిప్పు పెట్టి తగలబెట్టడం క్షమించరాని నేరం అన్నారు. పోలీసు వారు దీనిపైన తగిన చర్యలు తీసుకొని నిందితులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి చర్యలు ఎక్కడైనా జరిగితే సర్పంచులుగా తాము అందరం కూడా న్యాయం కోసం పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ సర్పంచ్ డి.వి. రమణ, ఓటేరు సర్పంచ్ లక్ష్మీరాజ, లింగేశ్వర నగర్ సర్పంచ్ ఎం కోటేశ్వరరావు, బ్రాహ్మణ పట్టు సుబ్రహ్మణ్యం రెడ్డి, అవిలాల సర్పంచ్ సి.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి)

సరిదిద్ది సమర్థవంతంగా ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తీసుకోవలసిన చర్యల పై దృష్టి పెట్టాల్సిన అవసరం కలదన్నారు. ఇందుకు మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండల పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్ లు, హాస్టల్ లు, పి హెచ్ సి లు, సచివాలయాలు, సంబంధిత కార్యాలయాలన్నింటినీ పరిశీలించడం ద్వారా సిబ్బంది పని తీరును అంచనా వేయవచ్చునని, లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఉదాహరణకు పాఠశాలలలో మధ్యాహ్న భోజనం తనిఖీ, బడి బయట పిల్లల వివరాల సేకరణ, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం సరఫరా సంబంధిత అంశాల పరిశీలన పి హెచ్ సి స్థాయిలో మెడికల్ ఆఫీసర్ల సమయ పాలన పరిశీలన, మందుల నిల్వ సామర్థ్యం, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, గర్భిణీలు బాలింతల నమోదు, పౌష్టికాహారం వారికి అందుతున్నదీ లేనిది పరిశీలించడం, వారి పని తీరులో లోపాలు ఉన్నట్లయితే గుర్తించి సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి నిర్ణీత గడువు లోపు వారి లోపాలను సరిదిద్దుకుని పని చేసేలా సూచనలు చేయడం, తద్వారా పరిపాలన సులువుగా సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆర్డిఓ లు కేవలం రెవెన్యూ అంశాల పైనే కాకుండా వారి పరిధిలో గల అన్ని కార్యాలయాల పని తీరును పరిశీలించాలన్నారు. ఈ సమావేశం లో డి ఆర్ ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్ ఎస్ఈ చంద్ర శేఖర్ రెడ్డి, డిఈఓ వరలక్ష్మి, ఐ సి డిఎస్పిడి వెంకటేశ్వరి, జిల్లా హార్టి కల్చర్ అధికారి మధుసూదన్ రెడ్డి, డిఎల్డిఓ రవి కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాసులు, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు కలెక్టరేట్ నుండి పాల్గొనగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలమనేరు, కుప్పం, నగరి ఆర్డిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల**



**చిత్తూరు ప్రతినిధి మేజర్న్యూస్:** వైకాపా పాలనలో గత ఐదు సంవత్సరాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్ మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఇందుకు నీతి అయోగ్ ఇచ్చిన నివేదికే నిదర్శనం అని అన్నారు. మంగళ వారం తిరుపతిలో వైకాపా నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై తీవ్ర విమర్శలు చేశారు, చంద్రబాబు అబద్దాల బుద్ధుడని సూపర్ సిక్స్ పథకాల పైన కపట నాటకాలు ఆడుతున్నాడని ప్రజా ద్రోహం చేయడం ఆయన నైజం అని తప్పుడు ఆరోపణలు చేశారు.ప్రజలు కోపాగ్నిలో బాబు ప్రభుత్వం భస్మం కాక తప్పదు అని కరుణాకర్ రెడ్డి మాట్లాడడం హేయ మైన చర్య అన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు భస్మం చేసిన విషయం ఆయన గుర్తు చేసుకోవాలన్నారు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి నిర్వాహకం ప్రజలకు తెలుసు తిరుపతిలో ఏ స్థాయిలో దోపిడీ చేశారు అనేది ప్రజలకు అందరికీ తెలుసు అందుకే ఆయనకు , ఆయన కుమారునికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను , సూపర్ సిక్స్ పథకాలను అన్నిటిని కూడా అమలు చేసి తీరుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు అన్నారు. ప్రస్తుతం 65 లక్షల మంది కి పైగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామ న్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3000 నుండి 4000 కు పెంచా మన్నారు.దివ్యాంగులకు 3000 నుంచి 6000, కు పది వేలు నుంచి, 15 వేలకు వరకు పెంచామన్నారు. సామాజిక పెన్షన్ అంది వ్వడం కోసం ప్రతి సంవత్సరం పెన్షన్ల కోసం రూ . 33 వేల కోట్లకు పైగా రూపాయలను ఖర్చు చేస్తున్నామన్నారు. సమావే శంలో చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజు, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు శశికర్ బాబు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గోపాల్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి




**తడ, మేజర్ న్యూస్:** అర్హులైన పేదవారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన పట్టణ సమితి సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం అర్హులైన పేద వారందరికీ ఇవ్వాలని అలాగే ఇల్లు లేని పేదవారికి ఐదు లక్షల రూపాయలు పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని కోరారు. ఈ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వేలాది ఎకరాలు భూమి లేని పేదలకు సాగుభూమి ఇవ్వాలని పోరాటం చేసి పేద ప్రజలకు భూములు ఇప్పించిన ఘనత సిపిఐ కు ఉందని అటువంటి భూములను తిరిగి దళితులు మైనార్టీ వర్గాల నుండి ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుని ఇండ్ల స్థలాల ఇస్తామనడం దుర్మార్గమని అక్రమంగా వేలాది ఎకరాలను అనుభవిస్తున్న భూస్వాముల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న భూములలో ఇళ్ల స్థలాలు ఇస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా సిపిఐ అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ సుధాకర్ రెడ్డి సిహెచ్ ప్రభాకర్ జనామాల గురవయ్య పార్థసారథి రమణయ్య పట్టణ కార్యదర్శి ఆనందబాబు సహాయ కార్యదర్శులు బాలు లక్ష్మి తదితరులు పట్టణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో కమ్మేసిన పొగమంచు

**- ఉదయం 9 గంటల వరకు వీడని మంచుతెరలు**

**నాయుడుపేట, మేజర్న్యూస్:** పట్టణంలో,పలు గ్రామాలను మంగళవారం పొగ మంచు కమ్మేసింది. నాయుడుపేట స్వర్ణముఖి బ్రిడ్జి ఊటీని తలపించింది. ఉదయం 9 గంటలు అయినప్పటికీ సూర్యోదయం కనిపించలేదు వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు.మంచు ప్రభావంతో ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు పొగ మంచుతో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. వృద్ధులు, పిల్లలు చలి తీవ్రతకు ఇంట్లో నుండి బయటకు రావడానికి జంకుతున్నారు. నాయుడుపేట పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా మంగళవారం పొగమంచు దట్టంగా కమ్మేసింది. శివారు ప్రాంతాల్లో వర్షం మాదిరిగా మంచు కురిసింది. భారీ వర్షం తలపించే రీతిలో ప్రాంతాన్ని పొగమంచు ముంచేసింది. కొన్నిచోట్ల 30 మీటర్లకు పైబడి దూరంలో వున్నవి ఏవీ కనిపించనంతగా పరిస్థితి వుంది.కొన్నిచోట్ల 30 మీటర్లకు పైబడి దూరంలో వున్నవి ఏవీ కనిపించనంతగా పరిస్థితి వుంది. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు తెరలు వీడలేదు. దీనికితోడు చలి తీవ్రత బాగా పెరిగింది. వివిధ పనులు, ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం ఉదయాన్నే బయటకు వెళ్లాల్సిన వారు చలితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలకు హెడ్లైట్లు వేసుకుని నెమ్మదిగా రాకపోకలు సాగించాల్సి వచ్చింది.ప్రస్తుత శీతాకాలంలో ఇంత భారీగా మంచుకురవడం ఇదే ప్రథమమని పలువురు అంటున్నారు.ఉదయం 9 గంటలు కావస్తున్న కూడా మంచు తగ్గలేదు. ఈ మంచులోనే కొందరు నిత్యావసరాలను కొనుగోలు చేశారు. మరి కొందరు ఇళ్ల నుంచి మంచు తగ్గాక బయటకు వచ్చారు.



## నేడు..144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే చొల్లంగి అమావాస్య

**-అన్నదాన కార్యక్రమం నిర్వహించండి**

**-దాతలకు శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ పిలుపు**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** నేడు (29వ తేదీ బుధవారం) అత్యంత పవిత్రమైన,144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే"చొల్లంగి" (మౌని) అమావాస్య రోజుని,ఈరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తే.. పితృదేవతలకు శాంతి చేకూరుతుందని మన హిందూ శాస్త్రం తెలియజేస్తుందని "శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్"వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.అన్ని దానాల్లోకి అన్నదానం గొప్ప అన్న సూక్తిని శిరసా వహిస్తూ శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్ గత కొన్నేళ్లుగా అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తోందన్నారు.కావున ప్రతినెల అమావాస్య రోజున తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అన్నదానం చేయడం ద్వారా దైవ కృపకు అలాగే పితృదేవతల సంతృప్తికి వారి ఆశీర్వాదానికి మీరు మీ కుటుంబ సభ్యులు పాత్రులు అవుతారని తెలిపారు.కాబట్టి విరాళం అందజేయాలనే దాతలు..వారికి తోచిన సహాయాన్ని ఆర్థిక రూపంలో అందజేయడానికి 9000469989 నెంబర్ కు ఫోన్ పే ద్వారా కానీ లేదా గూగుల్ పే ద్వారా గాని పంపవచ్చని ఆయన కోరారు.

## ఏపీ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధిగా బుద్ది విజయలక్ష్మి నియామకం



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బుద్ది విజయలక్ష్మి కృష్ణ కుమార్, ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. మంగళవారం ఆమెకు బాధ్యతలు అప్పజెప్పుతూ,దేవాంగ సమాజం అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర కన్వీనర్ గుత్తి త్యాగరాజు కోరారు.ఈ సందర్భంగా ఆమె స్వగృహం నందు నియమాక పత్రం అందజేశారు.సూళ్లూరుపేటకు చెందిన బుద్ది విజయలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్ గా,జన్మ భూమి కమిటీ వైస్ చైర్మన్ గా,తెలుగు దేశం పార్టీలో తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి గా,ప్రస్తుతం టీడీపీ పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి గా సేవలు అందిస్తున్నారు.దేవాంగ సమాజానికి బుద్ది విజయలక్ష్మి సేవలు ఉపయోగపడుతుంద అని భావించి,ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర ప్రతినిధిగా అవకాశం ఇవ్వడం జరిగిందని కన్వీనర్ గుత్తి త్యాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట దేవాంగ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న ప్రముఖ సినీ గాయని సునీత



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ గాయని సునీత దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయం అధికారులు శేవ వస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల సునీత మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సరం స్వామి వారి దీవెనలకోసం తిరుమలకు వచ్చానన్నారు. స్వామి వారి దర్శన అనంతరం తన్మయత్వం చెంది మాటలు రావడం లేదని తెలిపారు. స్వామి వారి వైభవాన్ని పాట రూపంలో కీర్తించారు.

## వాకాడులో ఉల్లా శిక్షణ




**వాకాడు మేజర్‌న్యూస్ :** మండల మహిళా సమాఖ్య నందు మండలంలో గుర్తించిన 37 మంది వాలంటీర్లకు మంగళవారం ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు చేతుల మీదుగా ఉల్లా శిక్షణ కార్యక్రమం మెటీరియల్‌ను ఆవిష్కరించి, వాలంటీర్లకు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వాలంటీర్లు వివోఏలు మండల వెలుగు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గూడూరులో రోడ్డు భద్రతా వారోత్సవాలు



**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా డీఎస్పీ గీత కుమారి, ఆర్టీఓ బిఎస్కే కిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. గూడూరు టవర్ క్లాక్ సెంటర్ నుండి చిల్లకూరు బైపాస్ వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో డీఎస్పీ గీతా కుమారి, పట్టణ సీఐ శేఖర్ బాబు, రూరల్ సీఐ కిషోర్ బాబు, ఎంవీఐలు ఆజాద్ జకీర్, సునీల్, ప్రభాకర్, ఏఎంవీఐ శాంతి, ఆదిశంకర, నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, పట్టణ యువకులు, పోలీసు సిబ్బంది హెల్మెట్లు ధరించి పాల్గొన్నారు.

## ప్రత్యేక పెన్షన్లను తనిఖీ చేసిన డాక్టర్ల బృందం



**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడు మండలంలో 15 వేలు పెన్షన్ పొందుతున్న హెల్త్ పెన్షన్ లబ్ధిదారులను మంగళవారం స్పెషలిస్ట్ డాక్టర్లు టీమ్ మండలం లో ఉన్న 12 మంది పెన్షన్ లబ్ధిదారులను వారి ఇంటివద్ద క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ బృందంలో డాక్టర్ మాధవ రెడ్డి, డాక్టర్ సలాఉద్దీన్ , డాక్టర్ దీప్తి, ఎంపిడిఓ పి యమ్ అన్నపూర్ణ రావు,ఈఓఆర్ డి ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు గాల్లో కలిసాయి : కామిరెడ్డి

- **సూపర్ సిక్స్ కాస్త డూపర్ సిక్స్ అయ్యింది**
- **ఇచ్చిన మాట తప్పడం బాబు నైజం**
- **ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బాబు విఫలమాయ్యారు**
- **కోవిడ్ లోను వై.యస్ జగన్ సంక్షేమం అందించారు**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** గత ఎన్నికల ప్రచారంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అంటూ ప్రజలకు మాట చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను గాల్లో కలిపేసారని మాజీ ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న వైయస్సార్సీపీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేనని సీఎం చంద్రబాబు చేతులెత్తేయడంపై మండలంలోని వైఎస్ఆర్సిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై మండలానికి చెందిన పలువురు వైసీపీ నేతలు స్పందించారు.ఈ సందర్భంగా మాజీ ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను ఎగ్గొట్టే తన నైజాన్ని సీఎం బాబు మరోసారి బయట పెటుకున్నారని, ఇందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సాకుగా చూపిస్తున్నారని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల్లో ఉందంటూ ఏ పథకము రాష్ట్ర ప్రజలకు ఇవ్వలేమని చేతులెత్తేసారన్నారు. కోవిడ్ సమయంలో కూడ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రజలకు అందించారన్నారు.హామీల అమలులో సీఎం బాబుకు, మాజీ సీఎం జగన్ కు చాలా తేడా ఉందన్నారు.2014 నుండి 2019 వరకు ఉన్న చంద్రబాబు పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వైయస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించారన్నారు.40 సంవత్సరాలు రాజకీయం ఉన్న సీయం బాబు రాష్ట్రనికి ఏమి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సీయం చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు నేడు డూపర్ సిక్స్ అయ్యిందన్నారు.నేడు రాష్ట్రంలో ఉన్న కూటమి పాలన సంక్షేమ పథకాల కోతగా పన్నుల మోతగా ఉందన్నారు.విద్యుత్ చార్జీల పెంపు , రిజిస్ట్రేషన్ ల చార్జీల పెంపు , చలానాలు వసూలు చేయడం సంపద సృష్టించడం అంటారా అంటూ ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు జీడిపి 15 % కంటే ఎక్కువ ఉంటేనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హామీలు ఇస్తానని చెప్పి రైతాంగాన్ని , మహిళలను, విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ లో పేదరికం 11.5 నుండి 6 శాతం తగ్గిందని నీతి అయోగ్ చెప్పిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు గత మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి , మండల వైసీపీ అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, నాయకులు రఘు నాయుడు ,కట్టా బాల సుబ్రమణ్యం,ఎల్లు మోహన్, తూముల కోటి,సాగి జితేంద్ర,కన్నలి బాలాజీ, బండి బాలు, అట్ల గోపాల్,అట్ల కృష్ణయ్య, పసల రమణ, గంజి దయా కృష్ణా యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం 27వ మహాసభను జయప్రదం చేయండి



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు మండలంలో సిపిఎం పార్టీ ఆఫీసు నందు మంగళవారం 28వ తేదీన నెల్లూరులో జరుగుతున్న 27వ మహాసభను జయప్రదం చేయాలని పోస్టల్ విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా వీరు ఇరువురు మాట్లాడుతూ.... నెల్లూరులో జరుగుతున్న 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఫిబ్రవరి 1,2,3,వ తేదీల్లో జరుగుతున్నది.3 తేదీ నెల్లూరు పట్టణంలో బహిరంగ సభకి తరలి రావాలని ప్రజలందరూ ఈ ప్రదర్శనలు పాల్గొని విజయవంతం చేయాలి.ఆత్మకూరు బస్టాండ్ నుంచి వి ఆర్ కాలేజీ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ జరుగుతుంది. దీనికి సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ పొలిటి బ్యూరో సభ్యుడు బి.వి రాఘవులు రాష్ట్ర సిపిఎం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం సభ్యులు రాజా, ఈశ్వర, జయంతి, ధనమ్మ,సరోజమ్మ,లక్ష్మయ్య, రవి, మొదలగు వారు పాల్గొన్నారు.

## గీత కులాల వారికి రెండు మద్యం షాపులు మంజూరు

**- సీఐ ప్రసాద్**



**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్లు గీత కులాల వారికి రెండు మద్యం షాపులను ప్రభుత్వం ఆధనంగా మంజూరు చేయడం జరిగిందని వాకాడు సీఐ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గెజిట్ నంబర్ 18-3025 ప్రకారం గీత కులాల వారికి ప్రభుత్వం మరో రెండు మద్యం షాప్తలను కేటాయించడం జరిగిందన్నారు. అందులో వాకాడు మండలంలో 1. చిట్టమూరు మండలంలో 1 మద్యం షాపును కేటాయించడం జరిగిందన్నారు. షాపులకు దరఖాస్తు చేసుకునే వారు గౌండ్ల కులానికి చెందిన వారుగా ఉండాలన్నారు. అలాగే వారి సబ్ కులం లో కూడా గౌండ్ల కులం వారు 2 గా రెవిన్యూ అధికారులు ధ్రువీకరించిన సర్టిఫికేట్ తోపాటు నేటివిటీలో తిరుపతి జిల్లాగా నమోదై ఉండాలన్నారు. గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులకు 50 శాతం రాయితీతో లైసెన్స్ ఫీజు చెల్లించే విధంగా ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. టెండర్లలో పాల్గొన దలచిన వారు రూ. 2 లక్షలు రీఫండేబుల్ లైసెన్స్ ఫీజును డీడీ రూపంలో చెల్లించాలన్నారు. ఈ నెల 27 న చి ఫిబ్రవరి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు తమ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందన్నారు.

## లిటిల్ ఏంజిల్స్‌లో ఘనంగా 40వ వార్షికోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు శారద నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో 40వ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ మోటివేషన్ స్పీకర్ సుధీర్ శాంద్రా, కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్యులన చేశారు.ఈ సందర్భంగా సుధీర్ శాంద్రా మాట్లాడుతూ సమాజంలో తల్లి,దండ్రి,గురువులకు మించిన హీరోలు లేరని, విద్యార్థులకు విద్యాతోపాటు విలువలు కూడా నేర్పించాలని ,విద్యయొక్క ప్రాముఖ్యతను పేరెంట్స్ కు వివరించారు.కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...విలువలతో కూడిన విద్యను అందించడమే ఎల్ఏపి ముఖ్య లక్ష్యమని,విద్యార్థుల అభ్యున్నతికి ప్రతినిత్యం తోడ్పాటు అందించడం జరుగుతుందని,పిల్లలందరూ చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు.చదువులో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని,విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల పౌండర్ బి.సుబ్రహ్మణ్యం రెడ్డి.పిఈటి సెక్రటరీ దయాకర్ రెడ్డి. ప్రిన్సిపాల్ నమశివాయం,ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డియర్ డబ్ల్యూ మహిళా కళాశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు కూడా చదువుకోవాలని ఉద్దేశంతో ఆల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ,డాక్టర్ సిఆర్ రెడ్డి, DRW మహిళా కళాశాలను ఏర్పాటు చేశారని ఈనాడు రాష్ట్ర స్థాయిలో కళాశాలకు మంచి గుర్తింపు ఉందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మెహర్ మణి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని D R W మహిళా కళాశాలలో 44వ వార్షికోత్సవ సందర్భంగా కల్చరల్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అమరావతి గ్రూప్స్ డైరెక్టర్ ప్రత్యూష హాజరయ్యారు ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ మెహర్ మణి మాట్లాడుతూ కళాశాల 44 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శ్యాంసుందర్ రెడ్డి డాక్టర్ సిఆర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలందరూ కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఈ కళాశాలను స్థాపించారని గుర్తు చేశారు రాష్ట్రస్థాయిలోనే కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందని అత్యాధునిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రత్యూష మాట్లాడుతూ కళాశాలలో వసతులు చాలా బాగా ఉన్నాయని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనం తరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి విద్యార్థినిలు డాన్సులు చేస్తూ సందడి చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు ,విద్యాసాగర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ ప్రయోగం ఒక చారిత్రాత్మకం

**- నింగిలోకి దూసుకెళ్లనున్న 100వ రాకెట్**
**- ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీహరికోట ఇస్రో చైర్మన్ వి నారాయణన్ మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు. వేద పండితులు దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలంటూ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ శ్రీ కాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వి నారాయణన్‌కు సాధర స్వాగతం పలికి ప్రత్యేక స్వామి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఇస్రో చైర్మన్ తో పాటు మరికొంతమంది శాస్త్రవేత్తలు జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు శాస్త్రవేత్తలకు ఆశీర్వాదం





ఇవ్వగా, స్వామి అమ్మవాళ్ళ తీర్థ ప్రసాదాలును ఆలయ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ మాట్లాడుతూ..శ్రీహరికోటలోని ఇస్రో బుధవారం ఉదయం 6:23 నిమిషాలకు నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ 100 వ ప్రయోగం విజయవంతంగా కొనసాగించేందుకు పూర్తిగా సంసిద్ధమైనదని. బుధవారం సిక్స్ జనరేషన్ జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ ప్రయోగం. ఇది ఒక చారిత్రాత్మక ప్రయోగమన్నారు. శ్రీహరికోట ఇస్రోలు మొట్ట మొదటిసారిగా 1979లో ఎస్ ఎల్ 3ఈ1 ప్రయోగం నిర్వహించామని ఆనాటి నుంచి నేటి వరకు చారిత్రాత్మక ప్రయోగాలు ఎన్నో నిర్వహించామని, రేపు ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ లాంచింగ్ 2025లో ఇది మొట్టమొదటి ప్రయోగమని, ఇస్రో శాస్త్రవేత్తలు సమిష్టి కృషితో గత ఏడాది వరకు 9 9 ఉపగ్రహాలను నింగిలోకి విజయవంతంగా ప్రయోగించామని, రేపు 100వ ,జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ ను ప్రయోగించబోతున్నామని తెలిపారు. బుధవారం ఉదయం 100 వ ప్రయోగమైన ఈ జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్ విజయవంతం కావాలంటూ నేడు తాము తమ శాస్త్రవేత్తలతో కలిసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నామని తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా చంద్రన్న ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** బాధిత కుటుంబాలకు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.పిచ్చాటూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దోమ్మరాజు భాగ్యలక్ష్మి అనే బాధితురాలికి రూ.40 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భాగ్యలక్ష్మి అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేసుకోవాల్సి వచ్చిందన్నారు.ఆమె పరిస్థితిని అడవిశంకరపురం కు చెందిన ఆయకట్టు చైర్మన్ పద్మనాభరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి లు తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నామన్నారు.వెంటనే స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 40 వేలు రూపాయలు మంజూరు చేశారని, ఆయనకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జయచంద్ర నాయుడు, కొల్లాపురి రెడ్డి, శ్రీనివాసులు, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిని అభివృద్ధి

**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసే విధంగా కార్యాచరణలో భాగంగా శ్రీకాళహస్తీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులతో స్వరముఖి నది కరకట్ట, స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాలను పరిశీలించారు, మహాశివరాత్రి సందర్భంగా స్వర్ణముఖి నదిలో ఉన్న వ్యర్థాలను తొలగించి భక్తులకు నదిలో స్నానాది పూజలు ఆచరించే విధంగా పరిశుభ్ర పరిచారని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే విధంగా తమ ప్రభుత్వం కలసి తాను పని చేస్తుందని, శ్రీకాళహస్తిలో రహదారులను మరమ్మత్తులు పేరిట నూతన రహదారులను ఏర్పాటు చేస్తూ ,డివైడర్లను నూతన అంగులతో ముస్తాబు చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి కరకట్టపై ఐ లవ్ యు శ్రీకాళహస్తి అనే అక్షరాలతో ప్రజలను ఆకట్టుకునే విధంగా శ్రీకాళహస్తిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో పాలకులు రహదారులను మరమ్మత్తులు కానీ. శ్రీకాళహస్తి అభివృద్ధి గాని ఎక్కడ చేసిన దాఖలాలు లేవని, తమ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసే విధంగా కార్యాచరణ చేపట్టి ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేశారు.

# శివయ్య సేవలో బెంగళూరుకు చెందిన విద్యా నారాయణస్వామి

శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు బెంగళూరు శ్రీ జగద్గురు శంకరాచార్య సంస్థానం ద్వారకా బదరీకాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా నారాయణ తీర్థ స్వామి వారు విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు. దేవస్థానం వేద పండితులు నారాయణస్వామి, వశిష్ట స్వామి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం యాదవ్, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రూ.కోట్లు దోచుకుంటున్న ముఠా గుట్టు రట్టు చేసిన తిరుపతి జిల్లా పోలీసులు

**- ఆరుగురు ముద్దాయిల అరెస్ట్, వారి వద్ద నుండి 32.5 లక్షల నగదు, 141 గ్రాముల బంగారం (విలువ సుమారు 10 లక్షలు) 8 సెల్ ఫోన్ లు, 2 ల్యాప్ టాప్, 1 సీమి మోడల్, 8 రూటర్స్, ముద్దాయి అకౌంట్లోని బాధితురాలి 10 లక్షల నగదు ఫ్రీజ్**
**- ముంబై క్రైమ్ పోలీసులని, సిబిఐ అధికారులమని చెప్పే వారి మాటలను నమ్మకండి**
**- హై ప్రొఫైల్ వ్యక్తులే కాదు, సాధారణ వ్యక్తులను కూడా ఎంచుకుని డబ్బులు కొట్టేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు**
**- తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి నగరానికి చెందిన సీనియర్ సిటిజన్ సుమారు 65 సం., వయసు కలిగిన మహిళకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ మరియు WhatsApp వీడియో కాల్స్ చేసి, ఢిల్లీ సిబిఐ అధికారులమని 200 కోట్లు మనీ ల్యాండరింగ్ కేసు లో బాధితరాలు పేరు మీద ఉన్నబ్యాంక్ అకౌంట్ ను చట్ట వ్యతిరే కార్యకలాపాలకు వినియోగిస్తూ లావాదేవీలు జరుపుతున్నారని అందువలన అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురి చేసి, వివిధ అకౌంట్లు కు ఆమె నగదు ట్రాన్స్ఫర్ చేస్తే వాటిని పరిశీలించి సదరు డబ్బులు మనీలాండరింగ్ కేసులో ఇన్వాల్వ్ కాకపోతే రిలీజ్ చేస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె వద్ద నుంచి 2.5 కోట్లు నగదును వివిధ అకౌంట్లో జమ చేసుకోవడం జరిగింది. తరువాత వారు స్పందించకపోవడంతో సైబర్ నేరం జరిగినట్లు గ్రహించి సదరు మహిళ 13-01-2025 తేదీన తిరుపతి జిల్లా వెస్ట్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగా సదరు పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఇంతకు ముందు వెస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ వారు రాజమండ్రి కి చెందిన పాలకొల్లు అరుణ్ వినయ్ కుమార్ అనే ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 24.5 లక్షల నగదు, ఒక XUV 700 కారు, రెండు సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్స్ లు, 16 గ్రాములు బంగారు, నేరం చేయడానికి సాంకేతికంగా ఉపయోగించిన పరికరాలును స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంతే కాకుండా అతని అకౌంట్లులో ఉన్న బాధిత మహిళ యొక్క 26 లక్షల నగదు లావాదేవీలను ఫ్రీజ్ చేయడమైనది.





కేసు తదుపరి దర్యాప్తులో భాగంగా, కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, అడిషనల్ అడ్మిన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, క్రైమ్, వెస్ట్ పోలీసు వారితో టీం ను ఏర్పాటు చేసి ఈ కేసుకు సంబంధించిన ఆరుగురు ముదాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.32.5 లక్షల నగదు, 141 గ్రాముల బంగారం, 8 సెల్ ఫోన్ లు, 2 ల్యాప్ టాప్, 1 సిమి మోడల్, 8 రూటర్స్ ఒక ముద్దాయి అకౌంట్లోని బాధితురాలి 10 లక్షల నగదు ఫ్రీజ్ చేయడమైనది. ముద్దాయిలు ఎలాగైనా డబ్బులు సంపాదించాలి అనే దురుద్దేశంతో తో మీడియేటర్‌ల సహాయం తో కంబోడియా దేశం వెళ్ళి అక్కడ జీతానికి కస్టమర్ సపోర్ట్ గా పని చేస్తూ, టెక్నాలజీ ఉపయోగించి సైబర్ క్రైమ్ ఎలా చేయాలో ట్రైనింగ్ పొంది, సైబర్ నేరాలకు పాల్పడి విశాఖపట్నం వచ్చి ఒక రూమ్ తీసుకొని అందులో నేరానికి ఉపయోగపడే సామాగ్రి SIM Module, Routers, Hi-Speed internet connections ఉంచి ఇక్కడి నుండే సైబర్ నేరాల పాల్పడాలని ప్రయత్నిస్తుండగా వారిపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని వీరు అమాయకులకు డబ్బులు ఆశ చూపి బ్యాంక్ అకౌంటు లు ఓపెన్ చేయించి వాటి ద్వారా నేరానికి పాల్పడినట్లు తెలిసింది. ఇప్పటి దాకా ఈ కేసులో ఏడుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 57 లక్షల నగదు, 38 లక్షల విలువ చేసే బంగారం ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి అకౌంట్లు లో ఉన్న బాధిత మహిళ యొక్క 36 లక్షల నగదు లావాదేవీలను ఫ్రీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు విశాఖపట్టణానికి చెందిన సింగంపల్లి గణేష్, పాలకొల్లు రవికుమార్, యుల్లి జగదీష్, పెంకి.ఆనంద్ సంతోష్ కుమార్ ఏసంతోష్, కర్రి.వాసుదేవ్‌లు. గత కొద్దిరోజులుగా దేశ వ్యాప్తంగా అనూహ్యంగా డిజిటల్ అరెస్టుల కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. సైబర్ కేటుగాళ్లు హై ప్రొఫైల్ వ్యక్తులే కాదు, సాధారణ వ్యక్తులను కూడా ఎంచుకుని డబ్బులు కొట్టేస్తున్నారు. ఏ దరార్యప్తు సంస్థలు కూడా వీడియో కాల్స్ ద్వారా అరెస్టులు చేయవు. OTP లేదా బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. తెలియని లావాదేవీలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. మీ బ్యాంకు, వ్యక్తిగత వివరాలను తెలియని వారు ఎవరితోనూ పంచుకోకూడదు. గుర్తుతెలియని నెంబర్ నుండి వాట్సప్ వీడియో కాల్ వస్తే స్పందించకూడదని అవసరమైన సమయంలో సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 112 లేదా తిరుపతి పోలీసు వారి వాట్సప్ నెంబర్ 80999 99977లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవిమనోహరాచారి శాంతి భద్రతలు, మహిళా డి.యస్.పి శ్రీలత, సి.ఐ లు మురళి మోహన్ వెస్ట్, వినోద్ కుమార్ సైబర్ ల్యాబ్, యస్.ఐ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





## టిటిడి రోడ్ల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో టిటిడి నిర్వహణలోని 19 రోడ్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. రుయా ఆస్పత్రి సర్కిల్ నుంచి అన్నారావు సర్కిల్, కపిలతీర్థం నుంచి లీలామహల్ సర్కిల్, మంగళం రోడ్డు, లక్ష్మీపురం సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్డు మీదుగా ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. 19 రోడ్లలో పలు చోట్ల గుంతలు పడి ఉండటంతో పాటు ఫుట్ పాత్ లు ఆక్రమణలు జరిగి ఉండటాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్డు మరమ్మత్తు పనుల పూర్తికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. జీవకోన నుంచి వచ్చే డ్రైనేజి నీరు వినాయక సాగర్ లో కలవకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆయన ఆదేశించారు. రుయా ఆస్పత్రి నుంచి అన్నారావు సర్కిల్ మార్గంలో ట్రీకటింగ్ ను వెంటనే చేయించాలని ఆయన ఆదేశించారు. అలాగే సెంటర్ బ్యూటిఫికేషన్ కూడా చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు, స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా రోడ్లను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడికి చెందిన సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీర్లతో పాటు అటవీ శాఖ అధికారులు, తుడ, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## అరణీయార్‌లో చేప పిల్లలు వదలడానికి కలెక్టర్ గ్రీన్ సిగ్నల్

- నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చర్చ
- విద్యుత్ సబ్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలి
- విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే వినతి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్ వెంకటేశ్వర్లును కోరారు మంగళవారం తిరుపతి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో పాటు పలువురు శాఖధిపతులను ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.గత వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెనలు మరమ్మత్తు పనులు చేపట్టాలని మంజూరైన పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, అందుకు అవసరమైన నిధులు త్వరగా విడుదల చేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు అరణియార్ లో 10 లక్షలు చేప పిల్లలు వదిలే అంశంపై కలెక్టర్ తో చర్చించగా వెంటనే అంగీకరించి ఫిబ్రవరి నెల 2వ తేదీ తరువాత వదులుకోవచ్చని కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.సమస్యలు పరిష్కారం కోసం ఒకరోజు నియోజకవర్గంలోని ఏదైనా మండలంలో సమీక్ష సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ను ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే వివరించారు. అక్కడ నుండి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని నియోజకవర్గంలో మూడియూర్ చామర్తి కండ్రిగ లకు మంజూరైన రెండు విద్యుత్ సబ్ స్టేషన్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఆ శాఖ ఎస్.ఈ ని కోరారు.వీటితో పాటు వివిధ శాఖల అధిపతులను ఎమ్మెల్యే కలిసి వారి శాఖలకు సంబందించిన సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.తన వినతులకు జిల్లా కలెక్టర్ తో పాటు అన్నీ శాఖల ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు.



## పనితీరులో ప్రథమ స్థానంలో ఎంపీ దగ్గుమళ్ల

- సీఎం ఆదేశాలను తుచా పాటిస్తున్న ఎంపీ
- చిత్తూరు పార్లమెంటు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డి ప్రసాదరావు
- దగ్గుమళ్ల చిత్తశుద్ధిని కొనియాడుతున్న టిడిపి శ్రేణులు, ప్రజలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజారిటీతో చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా గెలిచిన చిత్తూరు ఎంపీ ప్రసాదరావు పనితీరులో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, సహచర ఎంపీలతో కలిసి రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలు, హక్కులను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, టిడిపి, బిజేపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు జిల్లా అధికారుల సమన్వయంతో తన చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నారు. పల్లె ప్రాంతాలన్నీ ప్రగతి వైపు పయనించాలనే ధృఢ సంకల్పంతో...



ప్రణాళికలను రచించుకొని.., మొన్న జరిగిన లోక్ సభ శీతాకాల సమావేశాకు 95శాతం హాజరై,31 ప్రశ్నలను సంధించి.., అభివృద్ధి ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి విశేషంగా కృషి చేశారు. విద్యా, వైద్యం, త్రాగు నీరు, సిసి రోడ్లు ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాల కల్పన కోసం తన ఎంపీ నిధులను వెచ్చించారు. పరిపాలన అంశాల్లో అపార అనుభవం ఉన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ..అడ్మినిస్ట్రేషన్‌లో తనదైన శైలిలో ముద్ర వేస్తున్నారు. ఫలితంగా పనితీరులో ప్రథమంగా నిలిచి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలచేత ప్రశంసలందుకుంటున్నారు.

## శ్రీ శక్తి పీఠంలో నాగసాధువులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు గ్రామ సమీపంలో గల శ్రీ శక్తి పీఠంలో నాగ సాధువులు శనివారం సందర్శించారు. ఇందులో భాగంగానే శ్రీ శక్తి పీఠంలో గల దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలోనే పీఠం ప్రతినిధులు వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం తో పాటు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, శ్రీ శక్తి పీఠం రమ్యానంద భారతి మహాస్వామిని నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు.



## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ప్రారంభం

- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి, తిరుపతి ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన రవాణా శాఖ అధికారులు





**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్, ట్రాఫిక్ అధికారులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించిన రవాణా శాఖ అధికారులు. ప్రజలందరూ హెల్మెట్ ధరిస్తే ప్రాణహాని లేకుండా ఉంటుందని ఉద్దేశంతో అవగాహన సదస్సు నిర్వహించిన ట్రాఫిక్,రవాణా శాఖ అధికారులు. హెల్మెట్ ధరిస్తే రోడ్డు ఆక్సిడెంట్ జరిగినప్పుడు ప్రాణహానిని నివారించవచ్చు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనం నడిపేటప్పుడు యాక్సిడెంట్ జరిగే ప్రమాదం ఉందని, మద్యం సేవించి వాహనాన్ని నడిపేటప్పుడు మన కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను బాగుచేసారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు రూ.60 కోట్ల రూపాయలతో ఎన్.ఆర్.జి.ఎస్ నిధుల ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు,2 కోట్ల రూపాయలతో రోడ్లు, భవనాల శాఖ నిధులతో రోడ్ల మరమ్మతులు పనులు చేయడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులవృత్తులను ప్రోత్సహించడం పీఎం విశ్వకర్మ ముఖ్య ఉద్దేశం: డిఆర్ డిఎ పిడి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** కుల వృత్తులను ప్రోత్సహించి వారికి ఆర్థిక చేయూత అందించడం పీఎం విశ్వకర్మ ముఖ్య ఉద్దేశం అని పి డి డిఆర్డిఏ టిఎన్. శోభన్ బాబు తెలియజేశారు. తిరుపతి డి. ఆర్. డి. ఏ మీటింగ్ హాలు నందు ప్రధానమంత్రి విశ్వకర్మ పై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు 1) కుండలు, 2) చెప్పులు కుట్టే వారు, 3) శిల్పం తయారీదారులు, 4) బాస్కెట్ మేకర్, 5) డాల్ టాయ్ మేకర్, 6) లాక్ స్మిత్, 7) హామర్( సుత్తి) టూల్ బిట్ మేకర్, 8) ఫిషింగ్ నెట్ మేకర్, 9) బోట్ మేకర్. ఈ కులవృత్తులు చేయు వారు నమోదు చేసుకుని శిక్షణ పొందినట్లయితే వారికి టూల్ కిట్టు ప్రోత్సాహంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎం ఎస్ ఎం ఈ బి వి ఎస్ ఆర్ మూర్తి గారు మాట్లాడుతూ చేతి పనిముట్లతో పనిచేయు చేతి వృత్తుదారులు రిజిస్ట్రేషన్ కు అర్హులు అన్నారు. రిజిస్ట్రేషన్ 18 సంవత్సరాలు నిండిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. వారికి శిక్షణ ఇచ్చి ఐడి కార్డు ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబానికి ఒకరే అర్హులు అన్నారు. డిస్టిక్ ఇండస్ట్రీస్ అధికారి రామ్మూర్తి మాట్లాడుతూ వీరికి యంత్ర సామాగ్రి అవసరమైన వారికి మెలుకవులు అందించడం జరుగుతుందన్నారు. ఎల్డిఎం విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి మొదట విడత లక్ష రూపాయల వరకు లోన్ మంజూరు చేస్తారు 18 నెలల్లో రీపేమెంట్ చేస్తే రెండో విడత రెండు లక్షల వరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలి పారు. స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ లోకనాథం మాట్లాడుతూ వారు శిక్షణ పొందిన అంశాలలో నేర్చుకున్న వాటిని నైపుణ్యంతో చేసి వాటిని మార్కెట్ చేసుకునేందుకు మెలుకవులు తెలియజేశారు. శిక్షణ అనంతరం గతంలో శిక్షణ పొందిన కొందరికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిడి పి. ప్రభావతి, డిపిఎం జీవనోపాదులు.టి ధనంజయ రెడ్డి, ఆదినారాయణ, దూరవాసులు నాయుడు తిరుపతి నాగేశ్వరరావు,మెప్మా విభాగం నుంచి ఏవో శ్రీనివాస్ , డిపిఓ కార్యాలయం అధికారి ప్రభు రెడ్డి పాల్గొన్నారు.






## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక 2025 సంవత్సరం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ప్రముఖ వ్యాపారవేత్త. అన్నదాత. తెలుగుదేశం నేత బొల్లినేని జగన్నాథం నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సూర్యా దినపత్రిక వాస్తవాలను ప్రచురించి ప్రజలకు. అధికారులకు. ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక విలేకరులు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలి





**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అన్నారు. పెద్దపంజాణి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూగ్రామాలలో చేపడుతున్న అన్ని సర్వే కార్యక్రమాలను పూర్తి చేయాలని, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని మండల ఎంపిడివో బాలాజీ సూచించారు. ఈ సమీక్ష సమావేశానికి ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ హేమలత, పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి, ఉపాధి హామీ ఏపిఓ మురుగేషన్, ఎంసిఓ సుధాకర్ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ హాజరయ్యారు. అనంతరం జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రశంసా పత్రాన్ని పొందిన పెద్దపంజాణి మండలం ఉపాధి హామీ ఏపీవో మురుగేషన్ ను అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది సత్కరించారు.

## తిరుపతి రూరల్‌లో మద్యం దుకాణంకు దరఖాస్తులు ఆహ్వానం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం కేటాయించిన కల్లు గీత కార్మికులలో భాగంగా తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలంలో ఈడిగ కులానికి చెందిన వారు మాత్రమే ఫిబ్రవరి 5వ తేదీ లోపు మద్యం దుకాణంకు దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రొహిబిషన్ ఎక్సైజ్ తిరుపతి రూరల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరసా నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వన్యప్రాణి స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు



**పెద్దపంజాణి మేజర్‌న్యూస్:** మండలం శివారులోని బొమ్మలకుంట గ్రామంలోకి మంగళవారం ఓ దుప్పి దారి తప్పి గ్రామంలోకి ప్రవేశించింది. స్థానిక గ్రామస్తులు దుప్పిని చేరదీసి కాలికి బలమైన గాయం కావడంతో ప్రథమ చికిత్స చేసి అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఈ సమాచారం అందు కున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శోభనాద్రి బొమ్మలకుంట గ్రామంలోని దుప్పిని స్వాధీనం చేసుకుని అబ్జర్వేషన్ నిమిత్తం పుంగనూరు అటవీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

## అడవిలోకి చొరబడుతున్న వ్యక్తి అరెస్ట్



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అన్న మయ్య జిల్లా సానిపాయ అటవీ ప్రాంతం లో చొరబడుతున్న కొందరు వ్యక్తులను అడ్డుకున్న రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఒక వ్యక్తిని అరెస్ట్ చేసింది.టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సూచనలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఆర్ ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి.విష్ణు వర్ధన్ కుమార్ టీమ్, స్థానిక ఎఫ్బీఓ జి.అనిల్ కుమార్ సహకారంతో అన్నమయ్య జిల్లా సానిపాయ కేంద్రం నుంచి కూంబింగ్ చేపట్టారు.జాండ్రపెంట ఫారెస్టు బీటు పరిధిలో కొరతుకోన వద్ద కొందరు వ్యక్తులు అడవిలోకి చొర బడేందుకు ప్రయత్నం చేయగా,టాస్క్ ఫోర్స్ సిబ్బంది చుట్టు ముట్టారు.అయితే వారిలో అందరూ పారిపోగా ఒక వ్యక్తి పట్టుబడ్డారు.అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తీ గా గుర్తించారు.అతనిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగి భవిష్యత్తుకు..ఉరి యుపిఎస్ విధానం

**-ఏపీసిపిఎస్ఈఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఉద్యోగుల భవిష్యత్తుకు “ఉరి” లాంటిదే కేంద్రం తీసుకొచ్చిన ఈ యుపిఎస్ విధానమని ఆంధ్ర ప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి కేంద్ర ప్రభుత్వ విధులలో చేరిన ఉద్యోగులందరూ యుపిఎస్ పరిధిలోకి వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) అమలును మోదీ సర్కారు ప్రకటించిందన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానానికి బదులుగా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) అనే ఒక కొత్త విధానానికి గెజిట్ విడుదల చేయడం జరిగింది.కనీసం 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్నటువంటి ఉద్యోగులకు ఈ విధానం వర్తిస్తుందని,25 సంవత్సరాలు లేదా ఆ పైన సర్వీస్ పూర్తి చేసిన వారికి చివరి వేతనంలో 50శాతం బెనిఫిట్స్ ఉంటాయని తెలియజేయడం జరిగింది.పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) లో ఉద్యోగి దాచుకున్న 100శాతం సొమ్ము మొత్తాన్ని రిటైర్ అయిన తర్వాత తిరిగి ఇస్తుండగా, 2004 లో తీసుకు వచ్చిన నూతన పెన్షన్ విధానం (ఎన్.పి.ఎస్/సిపిఎస్)లో 60 శాతం మాత్రమే వెనక్కి ఇచ్చేవారు. ఇప్పుడు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)లో 100 శాతం ఉద్యోగి సొమ్ము ప్రభుత్వమే తీసుకుంటుంది. ప్రతి నెల 10శాతం చొప్పున 30-40 సంవత్సరాలు సర్వీసు చేసి ఉద్యోగి దాచుకున్న మొత్తాన్ని రిటైర్ అయిన తర్వాత ఇవ్వకుండా మొత్తం సొమ్మును ప్రభుత్వమే తీసుకోవటం అత్యంత దారుణమైన విషయం ఇది రిటైర్ అయిన ఉద్యోగికి ఉరితో సమానమని ఏపీ సిపిఎస్ఈఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ దుయ్యబట్టారు. కేవలం ఉద్యోగుల సొమ్ము కార్పొరేట్ శక్తులకు అడ్డంగా దోచి పెట్టడానికి తీసుకొచ్చిన విధానమే యుపిఎస్ అని వారు విమర్శించారు. ఓపిఎస్ విధానం పునరుద్ధరించాలని ఎన్ పిఎస్/యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యోగులంతా పోరాటం జరుపుతుంటే ఇప్పుడు అంతకంటే హీనమైన యుపిఎస్ విధానాన్ని తీసుకురావడం అ ప్రజాస్వామికమని చీర్ల కిరణ్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యమైన ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అత్యంత దారుణమైన యుపిఎస్ విధానానికి మద్దతు ఇవ్వకూడదని,రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ విధానానికి,యుపిఎస్ విధానానికి పెద్దగా తేడా లేదన్నారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని నిలుపుదల చేసిన విషయం గుర్తుచేశారు. గతంలో సిపిఎస్ ఉద్యోగులకు గౌరవ సిఎం చంద్రబాబు నాయుడు గారు ఫ్యామిలి పెన్షన్, గ్రాట్యుటీ ఇచ్చి మేలు చేశారని,అదే విధంగా ఇప్పుడు కూడా సిపిఎస్ ఉద్యోగులకు మేలు చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో ఏపీసిపిఎస్ఈఏ తిరుపతి జిల్లా అధ్యక్షుడు వంకీపురం పవన్,ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారి భరత్,మహిళా అధ్యక్షురాలు గుంటూరు రేఖ, సభ్యులు సునీల్ కుమార్ యాదవ్,ధరణి కుమార్,ఈశ్వర్ నాయక్, హర్ష, రాజు, మునీంద్ర బాబు, జానకిరామయ్య పాల్గొన్నారు.




## మాడవీధుల్లో సీసీ కెమరాల పరిశీలన

**- డి.ఎస్.పి.కె నరసింహమూర్తి. సిఐ డి గోపి**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మాడవీధులలో షాపులలో సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో. లేదా అని నాలుగు మాడవీధులలో ఉన్న దుకాణదారులును శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, శ్రీకాళహస్తి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపిలు తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు యొక్క ఉపయోగంపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డిఎస్పి ఎన్ ఎస్ మూర్తి వన్టౌన్ సిఐ గోపి. డి.ఎస్.పి ఎన్ఎస్ మూర్తి మాట్లాడుతూ..భద్రత చర్యలు దృష్ట్యా శ్రీకాళహస్తి పట్టణంలో దుకాణదారులు సీసీ కెమెరాలను పరిశీలించామని పూర్తి నైపుణ్యం కలిగిన సిసి కెమెరాలు దుకాణదారులు ఏర్పాటు చేసుకోవాలని దుకాణదారులకు సూచించామన్నారు, సీసీ కెమెరాలు యొక్క ఆవశ్యకతను దుకాణదారులకు అవగాహన కల్పించామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దృష్ట్యా కొద్దిపాటి, పోలీసులు పకడ్బందీగా నిఘా నేత్రం ఏర్పాటు చేసి ఉన్నామని, వ్యాపారస్తులు తమకు సహకరించే విధంగా దుకాణదారులు తమ సీసీ కెమెరాలు రహదారి కనిపించే విధంగా ఏర్పాటు చేస్తే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఎక్కడైనా ఎటువంటి అవకతవకలు జరిగిన వెంటనే అసీసీ కెమెరాలు ద్వారా పరిశీలించి నిందితుల్ని అదుపులో తీసుకోవచ్చని తెలిపారు. దుకాణదారులు పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు, దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోకపోతే ప్రజా భద్రత చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

## ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

**- వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి రూరల్ మండల వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, అధికారులు పేర్కొన్నారు. మండలంలోని సీ.గొల్లపల్లె గ్రామ సచివాలయంలో మంగళవారం అధికారులు ఆధార్ మొబైల్ క్యాంప్ ను ప్రారంభించారు. సచివాలయాల పరిధిలోని ప్రజలు హాజరై ఆధార్ అప్డేట్ చేయించుకున్నారు. ఆధార్ లేని చిన్న పిల్లలకు కొత్తగా నమోదుచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ విడుదల రవి,డిజిటల్ అసిస్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో, ఎంపీడీవోలకు సన్మానం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు కనబరిచిన తొట్టంబేడు మండల తహసిల్దార్ మధుసూదన్ రావు. మండల అభివృద్ధిఅధికారి పి.సురేంద్రనాథ్ లు గణతంత్ర దినోత్సవం నాడు తిరుపతిలోని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు దుశ్యాలవులతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఇంకా మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు గ్రామ ఇన్చార్జి భాస్కర్ ముదిరాజ్,మణి, సుబ్రహ్మణ్యం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కులాలకు మద్యం షాపు కేటాయింపు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గీత కులాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా మద్యం దుకాణాలను కేటాయించడం జరిగింది. గూడూరు ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కరీమా బేగం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి రెండు లక్షల రూపాయలు దరఖాస్తు రుసుంగా ప్రభుత్వానికి చెల్లించి సంబంధిత గౌడ కులానికి చెందిన ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఇందుకుగాను ప్రభుత్వం దుకాణం యొక్క లైసెన్స్ ఫీజు మొత్తంలో 50% రాయితీ కల్పించడం జరిగిందని తెలియజేశారు. గీత కులాల మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తులను ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ విధానంలో ఫిబ్రవరి 5వ తారీఖు వరకు స్వీకరించడం జరుగుతుందని.అదేవిధంగా గీత కులాల మద్యం దుకాణాలకు ఫిబ్రవరి 7 తారీఖున జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో కేటాయింపులు జరుగుతాయని తెలియజేశారు. బుధవారం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఇందు సంబంధించిన విధివిధానాలను తెలియజేయడం జరుగుతుందన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఉండడి



**నగరి, మేజర్‌న్యూస్:** 36వ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా నగరి పట్టణం నందు హెల్మెట్ అవగాహన గురించి సుమారు 100 మందితో హెల్మెట్ ర్యాలీ నిర్వహించడమైనది ఇందులో నగరి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ అజీజ్ ,నగరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవ రెడ్డి, నగరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం మహేశ్వర్ మరియు ఆర్టీవో పోలీసు సిబ్బంది వివిధ వాహన కంపెనీల షోరూం సిబ్బంది, నగర యువత వారి వారి సొంత వాహనాలలో హెల్మెట్లు ధరించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి నగరి అంబేద్కర్ స్టాచ్ వద్ద నుండి పోలీస్ స్టేషన్ చావడి ఓం శక్తి టెంపుల్ నాగలాపురం జంక్షన్ తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి ఈ ర్యాలీని ముగించడమైనది ఇందులో సుమారు 100 మంది వరకు పాల్గొనడం జరిగింది దీని ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు హెల్మెట్ ను తప్పక ధరించాలి హెల్మెట్ ధరిస్తే నూటికి 90% ప్రాణాపాయం నుంచి మనం రక్షించుకోవచ్చు అనే విషయాన్ని అందరికీ అర్థమయ్యే విధంగా తెలియ చెప్పడం జరిగింది.

## మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పేరుతో వాకింగ్ ట్రాక్

**- వయోవృద్ధులకు అందుబాటులో వాకింగ్ ట్రాక్**






**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రజలకు ఉదయం, సాయంత్రం సేద తీరే విధంగా అందుబాటులో వాకింగ్ ట్రాక్ లేకపోవడంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దానిపై దృష్టి సారించి శ్రీకాళహస్తి పట్టణం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వెలుపుల ఉన్న ఖాళీ ప్రదేశంలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పేరుతో వాకింగ్ ట్రాక్ పచ్చదనంతో పరిమళింప చేస్తూ హంగులు రంగులతో అధునాతకరమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. త్వరలో ఈ వాకింగ్ ట్రాక్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభోత్సవం వేసి శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నారు, ఈ వాకింగ్ ట్రాక్ అందుబాటులో రావడంతో పట్టణంలో వయోవృద్ధులకు సాయంత్రం, ఉదయం పూట కొద్దిపాటి అలసట తినడమే కాకుండా కొద్దిపాటి ప్రశాంతంగా ఉండేందుకు ఈ వాకింగ్ ట్రాక్ అణువుగా రాబోతుంది.

## రాష్ట్ర ఉత్తమ అవార్డు అందుకున్న ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్ఐ శేషమ్మ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్సైగా పనిచేస్తున్న శేషమ్మకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు దక్కింది. రాష్ట్రస్థాయి అవార్డును ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ (ఐఏఎస్), ప్రొహిబిషన్ ఎక్సైజ్, పోస్ట్ మెన్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా చేతుల అందుకుంది.

## తిరుపతి అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు....

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం అమలపరిచి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ ప్రకటత పరంగా తిరుపతి అంబేద్కర్ భవన్ నందు 29 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ భవన్ చైర్మన్ డాక్టర్ పరమశివన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏడు రోజులు నిర్వహించే కార్యక్రమం శ్రీ చెల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్, ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజు వక్త చే భారత రాజ్యాంగంపై ఉపన్యాసం, చర్చ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బహుజనులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని వారు సూచించారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని బౌండు వీధిలో వెలసిన శ్రీ హనుమంతు లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో ఉన్న ఆంజనేయ స్వామికి మంగళవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిబ్రవరి 3న వసంత పంచమి నాడు పండు వార్షికోత్సవ సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో మూలవిరాట్లకు అభిషేకం స్వామివారికి సహస్ర నామ అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రద్దు పేరిట..కార్మికులకు సౌకర్యాలు తగ్గించవద్దు

**-టీటీడీ ఇఓకు సిఐటియు వినతి**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ రద్దు పేరిట కార్మికులకు సౌకర్యాలు తగ్గించవద్దని, టీటీడీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి,టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు టి.సుబ్రహ్మణ్యంలు టీటీడీ ఈఓ శ్యామలరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం టీటీడీ పరిపాలనా భవనంలో కందారపు మురళి టీటీడీ ఈవో శ్యామల రావు తో కలిసి పలు అంశాలపై చర్చించారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో 16 వేల మందికి పైగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,సొసైటీ కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు,సెక్యూరిటీ, ఫారెస్ట్,ఇంజనీరింగ్, గార్డెన్,వాటర్ వర్క్స్,ఎఫ్ఎంఎస్,హెల్త్ తదితర విభాగాల్లో పనిచేస్తున్నారని వివరించారు. వీరికి వేతనాలు పెరగడం లేదని కాంట్రాక్టర్ల బాధలు వేధింపులు తప్పడం లేదని గుర్తు చేశారు. కార్పొరేషన్ లో విలీనాన్ని వ్యతిరేకిస్తూ అనేకమంది ఔట్ సోర్సింగ్,సొసైటీ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కై కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కోర్టులు ఇచ్చిన ఆదేశాల్ని టీటీడీ అమలు చేయడం లేదని వివరించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులు ,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,అందరికీ ఒకే రకమైన సౌకర్యాలు, వేతనాలు అందించాలని 31వ తేదీన జరిగే టీటీడీ బోర్డు సమావేశంలో సానుకూలమైన నిర్ణయాలు చేయాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. కార్మికుల సౌకర్యాలు తగ్గించబోమని వినతిపత్రంలో పేర్కొన్న అంశాలపై సానుకూలంగా చర్చిస్తామని చెప్పారు. బర్డ్ ఆసుపత్రిలో గత ఏడాది జనవరిలో జరిగిన మెడికల్ ఆఫీసర్ ఇంటర్వ్యూల ఫలితాలు నేటికీ వెల్లడి చేయలేదని ఆ కారణంగా రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కందారపు మురళి ఈ.ఓ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు చేస్తున్న నిరసన దీక్షలు 161 రోజులకు చేరుకున్నాయని వారి న్యాయమైన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఎఫ్ ఎం ఎస్ కార్మికులకు, హెల్త్ కార్మికులకు లడ్డు,వడ,బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. మహతి ఆడిటోరియం అనేక రిపేర్లతో ఉన్నదని దానిని ఆధునికరించాలని, సీట్లను రిపేరు చేయాలని తిరుపతి నగర ప్రజలకు అందుబాటులో ఉండేటట్టుగా మార్పులు చేపట్టాలని మురళి విజ్ఞప్తి చేశారు. సమస్యలపై సానుకూల నిర్ణయాలకై చర్చిస్తామని టీటీడీ ఈఓ శ్యామలరావు నేతలకు హామీ ఇచ్చారు.

## పాకాల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాకాలలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన జరిగింది. మండలంలోని సమస్యలను అధికారులను, ప్రజాప్రతి నిధులను, పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే పనులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం రోడ్డు వెడల్పు పనుల్లో స్థలం ఇచ్చిన రైతుకు ధన్యవాదాలు తెలిపారు. 12 కోట్ల రూపాయలతో దామల చెరువు - కొమ్మిరెడ్డిగారిపల్లి రోడ్డు వెడల్పుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొమ్మిరెడ్డిగారిపల్లి రోడ్డు వెడల్పు 3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని అర్హులైన లబ్దిదారులకు ఇళ్ళు మంజూరు చేయాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చిన ఎమ్మెల్యే, పదిపుట్లబయిలు, పేరసానిపల్లి పరిసర ప్రాంతాలలో ఏనుగుల దాడిలో ధ్వంసం అయిన పంటకు నష్ట పరిహారం త్వరగా రైతులకు పంపిణీ చేయాలని అధికారులకు తెలిపారు ముఖ్యంగా రైతులు వాళ్ల సొంత పొలంలో ఉన్న టేకు, వేప చెట్లు వారి అవసరాల నిమిత్తం తీసుకెళితే ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన స్థానిక రైతులు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే టేకు, వేప చెట్లు తీసుకువెళ్లే రైతులకు అనుమతి పత్రాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు తెలిపారు రమనయ్యగారి స్కూలు అభివృద్ధి పనులకు 50,000 తన వంతు సహాయార్థం ఇస్తానని తెలిపారు. అడవిపల్లి రిజర్వాయర్ నుండి పాకాలకు నీళు తీసుకు రావడానికి ప్రతి పాదనలు కలెక్టర్‌కు పంపాలని సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోకి తెలిపారు. ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశిరాల గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు పిఏపీ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 10 వ తరగతి స్టడీ మెటీరియల్‌ను 100 మంది విద్యార్థులకు దాత విశ్రాంత ఉపాధ్యాయులు త్యాగరాజులు నాయుడు ప్రస్తుత చిత్తూరు జిల్లా సాక్షరతా సమితి ఉద్యోగి సహకారంతో ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఎస్ టి యు రూపొందించిన స్టడీ మెటీరియల్ను మా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసిన త్యాగరాజు నాయుడు దాతృత్వానికి ధన్యవాదములు అని తెలియజేశారు. ఈ సందర్భంగా దాత త్యాగరాజు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధగా చదివి ఉన్నత ఆశయాలతో జీవితంలో ఎదగాలని తెలియజేశారు. ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు ఉపయోగకరంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పదో తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా మంచి మార్కులు సాధించడానికి సాధనంగా ఈ మెటీరియల్ ను రూపొందించారని, మెటీరియల్ తయారు చేయడానికి కృషి చేసిన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి గార్లకు ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించడానికి కష్టపడి చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సాక్షరతా సమితి సూపర్వైజర్ కందేశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు సుల్తాన్, భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నవీన్, నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, కనకాచారి, నీలవేణి, మహేష్, షణ్ముగం, అరుణ, సబిత, రాజేశ్వరి, ఉష, భారతి, మంజుల, వాణి పాల్గొన్నారు.



## మురుగునీరు సజావుగా వెళ్లేలా చెత్త తొలగించండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో అన్ని కాలువల్లో మురుగునీరు సజావుగా వెళ్లేలా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని ఖాదీకాలని, ప్రకాశం పార్కు రోడ్డు, శివజ్యోతి నగర్ తదితర ప్రాంతాలను కార్పొరేటర్లు శేఖర్ రెడ్డి, అనీష్, ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మురుగునీటి కాలువల్లో చెత్త వల్ల నీరు ఆగి పోతున్నాయని అన్నారు. దీని వలన దోమలు పెరిగిపోతున్నాయనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. కాలువల్లో చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ పెద్ద కాలువల్లో గ్యాంగ్ వర్క్ చూపించాలని అధికారులకు సూచించారు. పాడైన కాలువలు మరమ్మతులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలనే ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు, ప్రజలు మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని, కాలువల్లో వేయొద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వైకాపా పాలించిన 2019 -2024 మధ్యలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం మాత్రం మర్చిపోయారని.. నీతి అయోగ్ రూపొందించిన "ఆరోగ్య సూచీ నివేదిక-2025" ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీతి అయోగ్ విడుదల చేసిన నివేదికలు చూస్తే నాటి వైకాపా సర్కార్ చేసిన ఆర్థిక విధ్వంసం, రాష్ట్రాన్ని ఏ విధంగా అప్పులపాలు చేశారో అర్థమవుతుందన్నారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చిన నాటి సర్కార్.. తెచ్చిన అప్పులను సక్రమంగా వ్యయం చేయలేకపోగా.. అవినీతిలో కూరుకపోయిందని ఫలితంగా అప్పులు, వడ్డీలు తిరిగి చెల్లించలేని స్థితికి రాష్ట్రం దిగజారిందన్నారు. 2018-19లో రాష్ట్రంలో సొంత వనరుల ద్వారా ఆదాయం వృద్ధిరేటు 17.1 శాతం ఉంటే.. 2022-23లో ఆదాయం రేటు 9.8 శాతానికి దిగజారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు, ఆదాయ వనరులను పెంచేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని చెప్పారు. రుణాలను రీ షెడ్యూల్ చేయడం ద్వారా సుమారు 3 వేలకోట్లు భారం తగ్గించే ప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు. మరోవైపు పెట్టుబడులు పెట్టేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి నారా లోకేష్ గారి కృషి కారణంగా ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏపీకి వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయన్నారు. గడిచిన ఏడు నెలల్లో రూ. 6.33 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని, వీటి ద్వారా 4.10 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.

### విద్యార్థి ఆవేదన పై స్పందించిన

## మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

- సమాచారం అందిన అర్థగంటలో సమస్య పరిష్కారానికి కృషి...
- నేషనల్ టెస్ట్ ఏజెన్సీ వారు కండక్ట్ చేసిన జేఈఈ మెయిన్స్ అడ్మిట్ కార్డులో తప్పుగా పడ్డ విద్యార్థి పేరు...
- పలుమార్లు మెయిల్స్, ఫోన్లు చేసినా స్పందించలేదని విద్యార్థి ఆవేదన...
- విద్యార్థి సమస్యపై వారం రోజులుగా డిజిటల్ వద్ద నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ వద్ద సురేష్ పడిగాపులు...
- సహకరించాలని మీడియాను ఆశ్రయించిన విద్యార్థి, విద్యార్థి తండ్రి...
- సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన మంత్రి లోకేష్, జిల్లా కలెక్టర్, చంద్రగిరి ఎమ్మెల్యే...
- మధ్యాహ్నం 3 గంటలకు జరగబోవు జేఈఈ మెయిన్స్ పరీక్షకు అనుమతి...

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** మంగళవారం జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఎన్.టి.ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) చేసిన తప్పిదాల కారణంగా ఒక విద్యార్థి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయలేకపోతున్నాను అంటూ సోషియల్ మీడియాలో వచ్చిన కథనంపై స్పందించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చంద్రగిరి ఎంయల్ఏ పులివర్తి నాని సమాచారం అందిన 30 నుండి 45 నిమిషముల లోపు సమస్యకు పూర్తి పరిష్కారం దొరికినట్లు విద్యార్థి తండ్రి ఆనందం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఎం ఆర్ పల్లి నారాయణ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఆకుల కృష్ణారెడ్డి, రమాదేవిల కుమారుడు వైష్ణవ రెడ్డి అనే విద్యార్థి



జేఈఈ మెయిన్స్ కొరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నాడు. తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేసినప్పటికీ అడ్మిట్ కార్డులో పూర్తి పేరు వేరొకరిది రావడంతో ఆవేదన చెందిన విద్యార్థి ఎన్ టి ఏ కు మెయిల్స్ ద్వారా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమస్య పరిష్కరిస్తామని చెప్పిన ఎన్ టి ఏ చివరికి చేతులెత్తేసింది. ఎం ఆర్ పల్లి నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కు ఈ సమాచారాన్ని మొత్తం వివరించారు. ప్రిన్సిపాల్ హోదాలో ఆయన కూడా పలుమార్లు మెయిల్స్ చేయడం ఫోను ద్వారా వారితో మాట్లాడడం జరిగింది. మంగళవారం ఉదయం 6 గంటలకు చెర్లోపల్లి బైపాస్ వద్దగల ఐ ఆన్ డిజిటల్ వద్ద సిబ్బందిని విద్యార్థిని భవిష్యత్తు కొరకు మరోసారి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థి, విద్యార్థి తండ్రి ప్రయత్నించారు. ప్రయోజనం లేకపోవడంతో మీడియాను ప్రశ్నించారు. వారి వద్ద వివరాలను సేకరించి సోషల్ మాధ్యమాలలో షేర్ చేయడం జరిగింది. అంతేకాకుండా మీడియా వారు విద్యార్థికి న్యాయం చేయాలనే మంచి ఉద్దేశంతో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నానికి సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందిన 30 నుండి 45 నిమిషముల లోపు అందరూ ఒక్కసారిగా స్పందించారు. కలెక్టర్ ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థి తండ్రి తో ఫోన్లో మాట్లాడారు. వివరాలు తెలుసుకున్న మంత్రి లోకేష్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారికి ఫోను ద్వారా మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించారు. ఒక ఉన్నత అధికారి ఒకరిని చెర్లోపల్లి అయాన్ డిజిటల్ వద్దకు పంపించారు. బాధితులతోపాటు అయాన్ డిజిటల్ వారి వద్దకు చేరుకుని వారి సమస్యను వెంటనే పరిష్కరించారు. మధ్యాహ్నం 3 గంటలకు జరుగునున్న జేఈఈ పరీక్షకు ఒంటిగంటకు లోనికి అనుమతించారు. అయాన్ డిజిటల్ వారు ప్రత్యేకంగా విద్యార్థి పేరు పెట్టి పిలిచి లోనికి అనుమతించారు. విద్యార్థి తండ్రి సంతోషం వ్యక్తపరుస్తూ సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఐ ఆన్ డిజిటల్ సెంటర్ కి పంపి విద్యార్థిని జేఇఇ మెయిన్స్ రాసేందుకు ఏర్పాట్లు చేయించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4న రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల మధ్య కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంను ఏడాదికి నాలుగు సార్లు నిర్వహిస్తారు. రథసప్తమి, పవిత్రోత్సవాలు, వసంతోత్సవాలు, బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని చేపడుతారు.





## రథసప్తమి ఏర్పాట్లపై అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో ఇంఛార్జి మణికంఠ చందోలుతో కలిసి భద్రత, జన రద్దీ నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షించారు. టిటిడి వివిధ విభాగ అధికారులు, విజిలెన్స్- సెక్యూరిటీ మరియు పోలీసులతో సమన్వయం చేసుకుని ముందస్తుగా జన రద్దీని అంచనాలు వేసుకుని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అదనపు ఈవో సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ , అత్యవసర టీమ్స్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.సమగ్ర బందోబస్త్ పై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ఫుట్ రోడ్డు వాహనాల కదలికను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో తరలించేలిం చేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.అన్నప్రసాదం, పారిశుద్ధ్యం , శ్రీవారి సేవకులు, వైద్య బృందాలు, ఎల్ ఈ డీ స్క్రీన్లు, ఇతర ఏర్పాట్లపై సమీక్షించారు. అంతకు మునుపు ఆయన శ్రీవారి మెట్టు టోకెన్లు పై కూడా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజులు వర్చువల్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, తిరుమల అదనపు రామకృష్ణ, శేషారెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232